TIMES OF VARTHA (20-07-24)F_times of varha main (13-2).qxd 7/20/2024 6:37 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 20 - జూలై - 2024 |సంపుటి : 16 |సంచిక : 362 |పేజీలు 06 |వెల : 6/-

మెగాస్టార్ చిరంజీవిపై జగ్గారెడ్డి ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మెగాస్టార్ చిరంజీవిపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లా చట్టాలు తెచ్చి రైతుల చావులకు కారణమైన ప్రధాని మోడీని చిరంజీవి అభినందించారని, అదే రైతుల క్షేమం కోసం పోరాడిన రాహుల్‌గాంధీకి మాత్రం మద్దతు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. రైతుల నష్టాలపై సినిమాలు తీసే చిరంజీవి బిజెపి తీసుకొచ్చిన నల్ల చట్టాలపై ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. రైతుల కష్టాలపై సినిమాలు తీసే మీరు రైతుల ప్రాణాలు తీసిన బిజెపికి ఎందుకు మద్దతు ఇస్తున్నారని ఆయన నిలదీశారు. ఇక, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కెసిఆర్ రూ.7లక్షల కోట్లు అప్పు చేశారని, అందులో అప్పటి మంత్రి హరీష్ రావు భాగస్వామి కాదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.31 వేల కోట్లు మాఫీ చేసిందని బిజెపి కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి రైతులకు ఏం చేశారని జగ్గారెడ్డి ప్రశ్నించారు. నల్ల చట్టాలకు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయడంతో బిఆర్ఎస్, బిజెపి నేతలు షాక్‌లో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇక, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్లు చేయడానికి మాత్రమే పనికి వస్తాయని ఆయన సెటైర్ వేశారు.

ప్రీ స్కూళ్లుగా అంగన్‌వాడీలు!

త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు.. 4 నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్

రెసిడెన్షియల్ బడులు కూడా.. విద్యార్థులకు ఉచిత రవాణా!

వర్సిటీలకు వీసీలు, సిబ్బంది నియామకం..

విద్యావేత్తలతో సీఎం

విద్యారంగ బడ్జెట్‌ను గణనీయంగా పెంచుతామని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీలను ప్రీస్కూళ్లుగా మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. మూడో తరగతి వరకు ప్రీస్కూళ్లలోబీ 4 నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యమైన బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి పలువురు విద్యావేత్తలతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఏడాదికి రెండుసార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలుతెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేయడంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా బడుల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, ఆల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి విద్యా వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండడం లేదని, సరైన వసతులు లేవని చెప్పారు. వాటిని ప్రీ స్కూళ్లుగా మార్చి, వలంటీర్లను తీసుకొని వారికి అవసరమైన శిక్షణ ఇచ్చే యోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇక నాలుగో తరగతి నుంచి 12వ తరగతి దాకా సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత రవాణా సదుపాయం కల్పించాలనే యోచనలో ఉన్నట్లు చెప్పారు.

నేను, భట్టి సర్కారీ బడిలోనే చదివాం..

పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది నియామకం జరగలేదని, వీసీలు లేరని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం.. ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని తెలిపారు. యూనివర్సిటీలకు డెవల్‌పమెంట్ గ్రాంట్లు ఇవ్వాలని, ప్రతి వర్సిటీలో వివిధ అంశాలపై లోతైన చర్చ జరగాలని, అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ జానయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యా సూచికలో తెలంగాణ అట్టడుగున ఉందని, తామంతా ఉస్మానియా విశ్వవిద్యాలయం లోనే చదువుకున్నామని, ప్రస్తుతం అక్కడా విద్యా ప్రమాణాలు పడిపోయాయని ప్రొఫెసర్లు హరగోపాల్, శాంతా సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి తాము ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులపై విధాన పత్రం రూపొందిస్తే.. దానిపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆయా అంశాలపై మంత్రివర్గ ఉపసంఘంతోనూ చర్చించాలని వారికి సూచించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు అతి తక్కువ వడ్డీకి దీర్ఘకాలిక రుణాలు ఇస్తాయని, ఇప్పటికే పలు రాష్ట్రాలు వాటి సాధనకు ప్రయత్నిస్తున్నాయని ప్రొఫెసర్ జానయ్య సీఎంకు చెప్పగా.. ఆ అంశాన్ని పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న విద్యా శాఖ బడ్జెట్ తెలంగాణ ఏర్పడిన తర్వాత 6.4 శాతానికి పడిపోయిందని, విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ పెంపు అవసరమని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు.

గ్రూప్-2 వాయిదా

డిసెంబర్‌లో నిర్వహణ.. టీజీపీఎస్సీ ప్రకటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. డిసెంబర్‌లో నిర్వహిస్తామని తెలిపింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలనీ, పోస్టులను పెంచాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. వివిధ పోటీ పరీక్షల మధ్య ఎక్కువ సమయం లేనందున వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 రాతపరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేశామని వివరించారు. డిసెంబర్‌లో రాతపరీక్షల తేదీల వివరాలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటిస్తాం : భట్టి

నిరుద్యోగుల కోరిక మేరకు గ్రూప్-2 వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. దాన్ని పరిశీలించి వాయిదా వేయడం గమనార్హం. మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించామని భట్టి చెప్పారు. ఉద్యోగ ఖాళీలను వెతికి జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటిస్తామని అన్నారు. ఓవర్ ల్యాపింగ్ లేకుండా పోటీ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసమని చెప్పారు. ఉద్యోగ నోటిఫికేషన్లను ఆలస్యం చేస్తే ప్రభుత్వానికి జీతాల భారం తగ్గుతుందనీ, తాము అలా ఆలోచించడం లేదని అన్నారు. తమ బిడ్డలు స్థిరపడాలనీ, వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నామని వివరించారు. బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి కేసుల పాలైతే నిరుద్యోగులే నష్టపోతారని చెప్పారు. కొందరి లాభాల కోసం చేసే ప్రయత్నాల్లో ఇబ్బందులు పడొద్దని సూచించారు.

త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ప్రారంభం

కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తామని భట్టి అన్నారు. అధునాతన టెక్నాలజీతో వాటిని నిర్మిస్తున్నామని వివరించారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తామన్నారు. దేశంలోనే ఉన్నతమైన సబ్జెక్టు నిపుణులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా ఆన్‌లైన్‌లో పాఠాలను బోధిస్తారని వివరించారు. సన్నద్ధమయ్యే వారు ఆన్‌లైన్‌లోనే ప్రశ్నలు వేయొచ్చనీ, అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారు ఇక నుంచి అశోక్‌నగర్‌లో ఐదు రూపాయల భోజనంతో ఇబ్బంది పడాల్సిన పనిలేదని అన్నారు. నిరుద్యోగులు చెప్పిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తామని భట్టి చెప్పారు. వారు తమ బిడ్డలనీ, రాష్ట్ర సంపద, వారి మేధస్సు నిరుపయోగం కావొద్దనేదే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం నూటికి నూరు శాతం సమస్యలను వింటుందనీ, వాటిని పరిష్కరిస్తుందని అన్నారు. గ్రూప్-2 అభ్యర్థులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని చెప్పారు. అందులో భాగంగానే శుక్రవారం సచివాలయంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు మఠం శివానందస్వామి, మహేష్, స్రవంతి, అభినవ్, ఇంద్రప్రసాద్ నాయక్, చంద్రశేఖర్, మిత్ర, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. గ్రూప్-2 వాయిదా వేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రుణమాఫీ తీరు చూస్తుంటే 'చారాణా కోడికి బారాణా మసాలా' అన్నట్లుంది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఊరించి ఏడు నెలలు ఏమార్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ తీరు చూస్తే 'చారాణా కోడికి బారాణా మసాలా' అన్నట్లు ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. రుణమాఫీ ప్రక్రియపై కెటిఆర్ ఎక్స్ వేదికగా హస్తం పార్టీపై ఘాటుగా స్పందించారు. రుణమాఫీ అయిన రైతులకన్నా కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువ అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు రైతుమాఫీ పథకానికి మరణ శాసనాలు అయ్యాయని ఆరోపించారు. అన్నివిధాలా అర్హత ఉన్నా ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పేవారు లేరని, రైతన్నలు తమ గోడు చెప్పుకుందామంటే వినేవారు లేరని పేర్కొన్నారు. అర్హులైన లబ్దిదారులు రుణవ్రాఫీ కాక అంతులేని ఆందోళనలో ఉంటే ఎందుకీ సంబరాలని ప్రశ్నించారు. నలభై లక్షల మందిలో మెజారిటీ రైతులకు నిరాశే మిగిల్చినందుకా..? ముప్పై లక్షల మందిని మోసం చేసినందుకా..? అని నిలదీశారు. రైతు భరోసా డబ్బులు ఇంకా వేయలేదు : రెండు సీజన్లు అయినా రైతుభరోసా ఇంకా ప్రారంభించలేదని, జూన్‌లో వేయాల్సిన రైతుభరోసా నిధులను జులై వచ్చినా రైతుల ఖాతాలో వెయ్యలేదని కెటిఆర్ ఆక్షేపించారు. కౌలు రైతులకు ఇస్తానన్న 15 వేల రూపాయలు కూడా ఇవ్వలేదని, రైతు కూలీలకు ఇచ్చిన 12 వేల రూపాయల హామీ ఇంకా అమలు చెయ్యలేదని మండిపడ్డారు. మభ్యపెట్టే పాలన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ఇంతకాలం అటెన్షన్ డైవర్షన్, ఇప్పుడేమో ఫండ్స్ డైవర్షన్ జె తెలంగాణ అని పేర్కొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందిందడానికి నీతి ఆయోగ్ నివేదిక నిదర్శనం : కెటిఆర్

కెసిఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టిందనడానికి తాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసిన సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లెక్కలే నిదర్శనమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పేదరిక నిర్మూలనలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉందని నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సహా సుస్థిర అభివృద్ధి కోసం కెసిఆర్ చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు.

TIMES OF VARTHA (20-07-24)F_times of varha main (13-2).qxd 7/20/2024 6:37 AM Page 2

సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామంలో సూర్య ఆరోగ్య సంస్థ నిజామాబాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎడపల్లి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మంగల్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈవైద్య శిబిరంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 90మందికి ఉచిత రక్త పోటు,మలేరియా, కంటి పరీక్షలు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జ్వరం,వంటివి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరిగిందని వారు తెలిపారు.మరియు ఎవరికైనా తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా"షాహిస్త ఫిర్దోస్ సూర్య ఆరోగ్య సంస్థ కోఆర్డినేటర్ అమృత రాజేందర్, ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, అప్తో మెట్రిస్ట్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ పావని,మీట్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శైలజ, ఏఎన్ఎం శిరీష, ఆశవిజయ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.శుక్రవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్,ఆపరేషన్ థియేటర్,ఇన్ పేషంట్ వార్డ్,ఆక్సిజన్ ప్లాంట్,లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సంద ర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరు తున్నారు, సరిపడా వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉ న్నారా..? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉ న్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

వన మహోత్సవంలో భాగంగా నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే. జానీ రెడ్డి మొక్కలు నాటారు. ధర్పల్లి బస్ స్టాండ్ లో ఏర్పాటుచేసిన ఈ వన మహోత్సవ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక మండల అధికారుల సహకారంతో ఆర్.టీ.సి అధికారుల ఆధ్వర్యంలో ధర్పల్లి బస్టాండ్ ప్రాంగణంలో సుమారు 200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు.ముఖ్యంగా కాలుష్య నివారణ కోసం మొక్కలు ఎంతో దోహద పడతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత వహించాలని సూచించారు.మొక్కల సంరక్షణ బాధ్యతను బస్ స్టేషన్ కంట్రోలర్ కు అప్పగించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆనంద్,బస్ స్టేషన్ కంట్రోలర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

పిడిఎస్యు అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ సమావేశం కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో విద్యారంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించాడని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసీలను నియమించాలని, మెస్ చార్జీలు పెంచి హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, అసెంబ్లీ సమావేశలలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ప్రిన్స్, దేవిక, జిల్లా నాయకులు నిఖిల్, మనోజ్, రవీందర్, రామకృష్ణ, అక్షయ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబ దేవాలయం లో జరిగే గురుపౌర్ణమి ఉత్సవాలకు ఈటెలను ఆహ్వానించిన వడ్డే పల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జులై 21'వ తేదీన ఆదివారం నాడు కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబ దేవాలయం నందు జరిగే గురు పౌర్ణమి ఉత్సవాలకు మల్కాజ్గిరి పార్ల మెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ముఖ్య అతిథిగా రావల సిందిగా కోరుతూ, వారి నివాసంలో రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడ గురు పూర్ణిమ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మీరు తప్పక రావాల్సిందిగా కోరుతున్నామని వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఈటెల రాజేందర్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు పటేల్ (వెంకట్ కాంత్) బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హున్సా గ్రామంలో రుణ మాఫీ సంబరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా బోధన్ నియోజకవర్గంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ఎడ్ల బండితో ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు మిఠాయిలు తినిపించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రుణ మాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ మందర్న రవి, మాజీ ఎంపీటీసీలు శంకర్ పటేల్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మె శంకర్, ఈరయప్ప, మార్కాల్ శివకుమార్, హనుమాన్లు, వలకొండ నరేందర్, గడ్డం శీను, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. అయితే వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్ లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

పోచారం గ్రామంలో గ్రామ దేవతలకు జలాభిషేకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

వర్షాభావ పరిస్థితులు అధిగమించి వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలతో రైతులు, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని దేవతామూర్తులకు శుక్ర వారం గోదావరి జలాలతో జలాభిషేకం నిర్వహించారు. తాడ్ బిలోలి రేవు గోదావరి నుండి జలాలు తీసుకువచ్చి డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఉన్న దేవతా మూర్తులకు జలాభిషేకం నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభమై నెల 15రోజులు కావస్తున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో పంటలు వేసుకోవడానికి సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వేసిన పంటలు సైతం సాగునీళ్లు లేక ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని,వరుణుడు కరుణించి వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలతో పాటు ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గోదావరి జలాలతో గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయం, పోచమ్మ, రామాలయం, అరెల్లి మైచ్చమ్మ, జైతపూర్ పోచమ్మ, కట్ట మైసమ్మ, ఉరెడ్డమ్మ, దత్తాత్రేయ మందిరం,శివాలయం,మహాలక్ష్మి, ఆలయాలలో దేవతలకు అభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నీరడీ రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు తెనుగు అశోక్,గ్రామ కమిటీ కార్యదర్శి తాడెం సురేష్, గ్రామస్తులు అంబం పోశెట్టి,గోపి,మతాబ్ అంజన్, కుమార్, గుండ్లసాయిలు,మోరే విశాల్,గ్రామపెద్దలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5 నుంచి మున్సిపల్ వాటర్ సప్లయ్ కార్మికుల సమ్మె

బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆగస్టు 5 నుంచి మున్సిపల్ వాటర్ సప్లై కార్మికుల సమ్మె నిర్వహించనున్నట్లు బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బి ఎల్ టి యు రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.19,500లు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ గత సంవత్సర కాలంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ మేయర్, లేబర్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు పలు దఫాలుగా వినతులు ఇవ్వడం, ధర్నాలు, నిరసనలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్, ఫిల్టర్ బెడ్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోతే ఆగస్టు 5 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. దీనికి సంబంధించి ఈనెల 22న సమ్మె నోటీస్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లయ్ స్ట్రీట్ లైట్స్ గార్డెన్ ఫిల్టర్ బెడ్స్ సెక్షన్ లకు చెందిన కార్మికుల సంఘం అధ్యక్షుడు రాహుల్, ప్రధాన కార్యదర్శి ఎ. హరిష్, సీనియర్ నాయకులు మురళి, శ్రీశైలం, రాజేశ్వర్, కె. సతీష్, రతన్, నవీన్, అన్ని ఐదు జోన్ ల ఫిల్టర్ బెడ్స్ కార్మికులకు పాల్గొన్నారు.

మహంకాళి బోనాల పండుగ

టైప్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్నూర్ నీలకంఠ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు ముడుపులు సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో నీలకంఠ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రైతన్నల రైతు బాంధవులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు సిహెచ్ భాస్కర్ చారి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు రుణ విముక్తిని చేసి రైతులకు అండగా ఉంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయ శిఖరాలు చేరుకుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు సిహెచ్ భాస్కర్ చారి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అది శిలాశాసనం అని వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. భారతదేశ చరిత్రలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలను సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజున్నారు. రాష్ట్ర జనాభాలో 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందజేయడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ లు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీ ఇచ్చిన నెరవేర్చి తీరుతుందని సందేశాన్ని ప్రజలు గమనించాలన్నారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడంతో సన్న చిన్న కారు రైతులలో ఆనందం వెల్లివిరుస్తుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో రైతుల కుటుంబాల్లో ఆనందం నింపిందన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వం ఏకకాలంలో అమలు చేయని రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిహెచ్ భాస్కర్ చారి అన్నారు.

జిపి, ఎజిపిల నియమాకాల ఉత్తర్వు జారి

జిపిగా వెంకటరమణ గౌడ్, ఏజీపీగా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కోర్టులో జిల్లా అధికార యంత్రాంగం కోసం తాత్కాలిక న్యాయాధికారులను నియమిస్తు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి ఉత్తర్వులు మేరకు గవర్నమెంట్ ప్లీడర్ గా సినీయర్ న్యాయవాది వెంకట రమణ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పెండెంమ్ రాజు లను నియమించినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. రమణ గౌడ్ నిజామాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో జిల్లా అధికార యంత్రాంగం తరపున సివిల్ దావాలలో న్యాయ వ్యవహారాలను నిర్వహిస్తారు. రాజు నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జిల్లా అధికార యంత్రాంగం తరపున సివిల్ కేసులలో న్యాయ వ్యవహారాలను నిర్వహిస్తారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నమెంట్ ప్లీడర్ గా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన నేపథ్యంలో రమణ, రాజు నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను మర్యాదపూర్వకంగా కలిసి తమ నియమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె ఇరువురికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహ సొసైటీలో ఘనంగా బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ సొసైటీ జిల్లాలోనే హెచ్ఐవి / ఎయిడ్స్ నివారణకు కృషి చేస్తుందని, అందులో భాగంగా మహిళా సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జెండర్ లలో పనిచేస్తూ ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు తీయడం గొప్ప విషయం అన్నారు. అంటువ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని అమ్మవారి ఆశీర్వాదం కోసం బోనాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ బోనాల ఊరేగింపు మారుతీ నగర్ లోని స్నేహ సొసైటీ నుంచి గౌతమ్ నగర్ లోని మైసమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్ళింది. ఈ బోనాలను ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, రక్ష, సుచిత్ర, వినీత, శివసత్తులు, నరహరి, హర్షిత్, మహతి బోనాలు ఎత్తి ఊరేగింపుగా వెళ్లారు. అదేవిధంగా ట్రాన్స్ జెండర్లు, జోగీనులు భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, ప్రోగ్రాం మేనేజర్ మోఇస్ అహ్మద్, విజయ్, మౌనిక, అన్విత, ఔట్రీచ్ వర్కర్లు, ఎడ్యుకేటర్లు, మహిళా సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, మానసిక వికలాంగులు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అందుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల శాంతియుత ధర్నా కు మద్దతుగా నిలిచిన రవిసింగ్

కార్మికులకు న్యాయం జరిగే దాకా అండగా ఉంటా

వాళ్లకు న్యాయం చేయడమే నా లక్ష్యం...

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటాం కార్మికులు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడ "వివిన్ డ్రక్స్" పరిశ్రమలో పనిచేసిన 300 మంది కార్మికులకీ గత 8 నెలలుగా వేతనాలు చెల్లించలేని పరిశ్రమ యాజమాన్యం అకస్మాత్తుగా మమ్మల్ని విధుల నుండి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి, అంటున్న కార్మికులు,పెండింగులో ఉన్న వేతనాలు చెల్లిచాలంటూ పరిశ్రమ ప్లాంట్ పైకిక్కియాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు, వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడనుండే ఆత్మహత్య చేసుకుంటాం, అంటున్న కార్మికులు, పరిశ్రమ నష్టాల్లో ఉంది, వేతనాలు చెల్లిచలేని పరిస్థితిలో ఉంది అంటున్నా పరిశ్రమ యాజమాన్యం, కార్మికుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు..

దోమల నివారణ పట్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

దోమల వలన విషజ్వరాలు, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన తీసుకుని వచ్చేందుకు జి.ఎచ్.ఎం.సి ఎంటమాలజీ పి.ఓ ఇంద్రసేన, సి.ఓ ముస్తఫా, ఎంటమాలాజీ సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బందితో కలిసి డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో ప్లకార్డులు పట్టుకుని పాదయాత్ర చేస్తూ పర్యటించి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గుంతలలో నిల్వఉన్న వర్షపు నీటిలో దోమల మందు పిచికారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు నిల్వ ఉన్న నీటిలోనే లార్వా పెరిగి దోమల వ్యాప్తి జరిగి, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కావున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన ఇంటి పరిసరాలలో అనగా నల్లగుంతలు, కూలర్స్, పూల కుండీలు, డ్రమ్ములు, టైర్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ బకెట్లు, మట్టి కుండలు, బిల్డింగ్ పైన ఉండే సింటెక్స్, సిమెంటు గోళాలు మొదలగు వాటిలో నిల్వఉన్న నీటిని వారానికి ఒకసారైనా తొలగించాలని అన్నారు. దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టాలని అన్నారు. అదేవిధంగా ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేటర్ తెలియజేశారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరం ,చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ మీ కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచనలు పాటించాలి అని కార్పొరేటర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళా సంఘాల ప్రెసిడెంట్లు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్.పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఎంటమాలాజీ సిబ్బంది, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

వినాయక్ నగర్ లోని అపార్ట్మెంట్ లో వరద నీరు

డ్రైనేజీ సమస్య ను పరిష్కరించిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గత వారం రోజులుగా వర్షంకురుస్తున్న కారణంగా వినాయక్ నగర్ లో డ్రైనేజీ జామ్ అయి పంచవతి అపార్ట్మెంట్ సెల్లార్ లో డ్రైనేజీ నీరు నిండిపోవడం జరిగింది ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం తో వెంటనే స్పందించి సంభందిత అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజీ లైన్ క్లియర్ చేయాలని తెలిపారు దానికి అధికారులు సంఘటనా స్థలానికి తమ సిబ్బందితో చేరుకొని పని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ,బస్తీల్లో వర్షా కాలంలో ఏర్పడుతున్న సమస్యలకు ప్రజలకు అందుబాటులో ఉండి తక్షణ పరిష్కారం అందించడానికి కృషి చేస్తున్నాను అని అన్నారు. అనంతరం కార్పొరేటర్ అధికారులకు సూచిస్తూ ఎల్లప్పుడు వర్షం వచ్చినప్పుడు పంచవతి వాసులు నరకం చూడడం జరుగుతుంది దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఏం సి ఏఇ మొహమ్మద్ రషీద్,వాటర్ డీజిఎం షంషీర్ గారు,సెక్షన్ మేనేజర్ అనిల్,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాములు,తోపాటు స్థానికులు ఎన్వి రత్నం,సురేంద్ర యాదవ్,కాలనీ అధ్యక్షుడు సిద్ధి రాములు, మహేష్,శివ, గంగోలి చంద్రశేఖర్, శ్రీనివాస రావు వాటర్ వర్క్స్ సిబ్బంది ఉన్నారు....

మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుకై బిక్షాటన

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె మల్టి పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని శుక్ర వారం మండల కేంద్రం లో భిక్షాటన చేశారు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానం అన్ని పనులు అందరూ కలిసి చేయాలనే నిబంధనల వల్ల రాష్ట్రంలో నైపుణ్యం లేని పనులు చేయడం ట్రాక్టర్ నడపడం కరెంటు స్థంభాలు ఎక్కి విద్యుత్ సరఫరా లో పనిచేసిన కార్మికులు అకస్మాత్తుగా చాలామంది చనిపోవడం జరిగినదినీ వారి కుటుంబాలు వీధిన పడ్డాయని అధికారులు ప్రజా ప్రతినిధులు ఎవ్వరు కూడా పట్టించుకో లేదని పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై గత ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేసిన ఎటువంటి ప్రత్యామ్నాయము లభించలేదనీ ఆవేదన వ్యక్తంచేశారు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు పెర్మనెంట్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది . పంచాయతీ సిబ్బందికి గత 7 నెలలుగా వేతనాలు లేక దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారని చెప్పారు అప్పుల పాలయ్యారని ఇటీవల 150 కోట్ల పైచిలుకు గ్రామపంచాయతీ సిబ్బంది వేతన గ్రాంటును మంజూరు చేయడం జరిగినది అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు కిందిస్థాయిలో అధికారులు ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదు తక్షణమే విడుదలైన గ్రాంట్ ఇతర నిధులకు మళ్ళించకుండా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా పై అధికారులు చర్యలు చేపట్టాలని జీవో నెంబరు 51 మరియు మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తారీఖున వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రంలో జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న సీనియార్టీ గల ఇతర సిబ్బందిని అర్వతలను బట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ సిబ్బందికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ పీఎఫ్ ఈ ఎస్ ఐ అమలు చేయాలనీ కోరారు ఈనెల 21 న ప్రజా ప్రతినిధులకు పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని వినపత్రాలు ఇవ్వాలని ఈనెల 22న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు ఇవ్వాలని తదుపరి అసెంబ్లీ హైదరాబాద్ కార్యక్రమానికి సన్నద్ధమ వుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం తగు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి నవిల నాగరాజు సలహాదారులు జలగం తిరపయ్య ,వీరయ్య, పరశురాములు ,వీరారెడ్డి వెంకట్ ,నాగయ్య ,గురవయ్య స్లైలాబు పాల్గొన్నారు

బాన్సువాడలో కాంగ్రెస్ శ్రేణుల వాహనాల భారీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ రైతులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు రుణమాఫీ సంబరాల్లో భాగంగా బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వర్ని చౌరస్తా నుండి బాన్సువాడ వరకు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ భారీగా బైక్ ర్యాలీ భారీ కాన్వాయ్ తో వర్నాన్ని కూడా లెక్కచేయకుండా వర్ని నుంచి బాన్సువాడ వరకు బైక్ మీద వెళ్లిన ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ రైతులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎరుకల రాజవ్వ కుటుంబానికి ఆర్థిక సాయంచేసిన గట్టు ప్రశాంత్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల రాజవ్వ గురువారం రాత్రి మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశాడు ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆయనతో పాటు రమేష్ రాజు సిద్ధ రాములు తిరుమలరెడ్డి నిఖిల్ మరియు గ్రామ ప్రజలు ఉన్నారు..

భారతదేశంలోనే ఉత్తమ కలెక్టర్గా మెదక్ జిల్లా కలెక్టర్

ఢిల్లీ వెళ్లిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

భారతదేశంలోనే ఉత్తమ కలెక్టర్గా అంతకుముందు ప్రధానమంత్రి అవార్డు అందుకున్న కలెక్టర్ ఢిల్లీలో మరొక అకాశం తో పరిపాలన సంస్కరణలు ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా భారతీయ పాలనా మరియు ప్రజా విధానంఅంశంపై బంగ్లాదేశ్ డిప్యూటీ కమిషనర్స్, జిల్లా కలెక్టర్లకు శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భారత కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం భారతీయ పాలనా మరియు ప్రజా విధానం అనే అంశంపై బంగ్లాదేశ్ దేశానికి చెందిన డిప్యూటీ కమిషనర్స్ తో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై చేపట్టిన చర్యలు గురించి పూర్తిస్థాయిలో వివరించారు దీంతో పాటు గతంలో ఆసిఫాబాద్ కలెక్టర్గా పని చేసిన సమయంలో ఇన్నోవేటర్ ప్రోగ్రాంలో భాగంగా వాటి గుర్తింపుగా వచ్చిన ప్రధానమంత్రి అవార్డుకు సంబంధించిన వివరాలు కలెక్టర్లకు ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.అలాగే ప్రస్తుతం దేశంలో సుపరిపాలన పై చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా అందరికీ తెలియజేశారు. దీనికి సంబంధించి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై అవగాహన కల్పించడం పట్ల ఆయన్ను ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇతర దేశస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు రాహుల్ రాజ్ ను అభినందించారు ఈ సందర్భంగా సుపరిపాలన అనే అంశంపై శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు అభినందిస్తూ మెమెంటో అందించారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణ ఔత్సాహికుల పాలిట వరం

ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్

ఔత్సాహికులు 9100678543 నంబర్కు వాట్సప్ లో వివరాలు పంపాలి

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్స్ ద్వారా విస్తృత ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ తెలిపారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎల్పిఓ లకు డిపిఓ లకు ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్స్ ను అందించారు ఈ సందర్భంగా ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ ఎం పి ఓ డిపిఓ డిఎల్పిఓ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసుకొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఔత్సాహికులకు, విద్యార్థిని విద్యార్థులకు చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు.ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని ఈడీఎం పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ కు చెందిన 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్ కు వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్ లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడు తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ శరత్ ఎం పి ఓ లు డి ఎల్ పి ఓ లు డిపిఓ లు, పాల్గొన్నారూ.

బేగంపేట్ లో వైభవంగా జరిగే ఆషాడ మాస బోనాలు పండుగ ఉత్సవాల కు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణలో వైభవంగా జరిగే ఆషాడ మాస బోనాలు పండుగ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్లోని ప్రకాష్ నగర్ రామలింగేశ్వర స్వామి టెంపుల్ లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి లతో కలిసి దేవాలయ నిర్వాహకులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, నరేష్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

మండల రెవన్యూ అధికారికి గారికి ముదిరాజుల వినతిపత్రం సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు పట్టణంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారి గారికి తమ యొక్క న్యాయబద్ధమైన డిమాండులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మండల కేంద్రానికి చెందినటువంటి ముదిరాజులు తమ యొక్క వినతి పత్రాన్ని మండల రెవన్యూ అధికారికి అందజేశారు.వినతిపత్రంలో పేర్కొన్న ముఖ్య అంశాలు తెలంగాణ వ్యాప్తంగా ముదిరాజులు 60 లక్షలకు పైగా ఉన్నారు. కాబట్టి జనాభా ప్రకారం ప్రతి జిల్లాకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.ముదిరాజు లను 19-09-2009 ను వెంటనే అమలు చేయడం.ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కొట్ల నిధులు మంజూరు చేయాలి.చెరువులు, కుంటల పై ముదిరాజు/ బెస్తలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలి.మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలు 75% సబ్సిడీతో మంజూరు చేయుటకు 1000 కోట్ల నిధులు కేటాయించాలి.

చేనేత కార్మికుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి

ప్రభుత్వానికి చేనేత కార్మికుల విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ యొక్క సమావేశంలో చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం చేనేత పరిశ్రమ తాము నేసిన వస్త్రాలు అమ్ముడుపోక బీదరికం అనుభవిస్తున్నారు.బ్యాంకు రుణాలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు.బ్యాంకు వాళ్లు లాయర్ నోటీసులు పంపించడం వలన కార్మికులు ఆందోళన చెందుతున్నారు.కావున తమ యొక్క బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే గతంలో ఉన్నటువంటి త్రిబుల్ స్కీం,నూలు సబ్సిడీ,చేనేత భీమా,చేనేత కార్మికులు వృద్ధులకు కొత్త పింఛన్లు,మొదలగు పథకాలన్నీ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఏలే అశోక్,సింగం కృష్ణ,గుర్రం సత్యనారాయణ,గంజి రాములు,దోనాల శ్రీను,దోర్నాల దాసు,దోర్నాల సత్యనారాయణ,ఎలే యాదగిరి,విడం వెంకటేశం,కర్నాటి నరేష్,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదులలో తప్పు దోవ పట్టించ వద్దు

లోక యుక్త ఇన్వెస్ట్ గేషన్ అధికారి మత్యు కొషీ

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె తప్పుడు పిర్యాదు లతో తప్పు దోవ పట్టంచ వద్దని తెలంగాణ రాష్ట్ర లోక యుక్త ఇన్వేస్ట్ గేషన్ అధికారి మాత్యూ కొషి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని రాఘవ పురం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న క్వారి పై నడి గూడెం మండలం చాకిరాల గ్రామానికి చెందిన మాతంగి యేసు బాబు పలు మార్లు పిర్యాదు చేయడం తో విచారణ చేయడం జరుగుతుందన్నారు క్వారీ నిర్వహణలో ప్రభుత్వం కల్పించిన ప్రతి నియమ నిబంధనల ను పరిశీలించిన అనంతరం రికార్డులు అనుమతి పత్రాలు కాలుష్య నియంత్రణ పద్ధతులు మైనింగ్ లీజు గడువు భూమి పట్టా సర్వే నంబర్ లు క్వారీ చుట్టు ఉన్న రైతుల నుంచి వివరాలు సేకరించి వ్యవసాయం చేసి ప్రతి ఒక్కరి కి క్వారీ నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు బ్లాస్టింగ్ సమయం లో చుట్టు రైతుల భూములు రాళ్ళు పడుతున్నాయా అని అడిగారు క్వారీ లో ఎలాంటి అవకతవకలు జరగ లేదని ప్రభుత్వానికి కట్ట వలసిన ప్రతి టాక్సీ బకాయిలు లేకుండా చెల్లించడం జరుగుతుందని చెప్పారు తప్పులు జరిగే చోట కచ్చితంగా అడగాలని సూచించారు తపుడు పిర్యాదు లతో అధికారుల సమయం వృధా చేయవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో లోక యుక్త అధికారుల బృందం శివ ప్రసాద్ రాం రెడ్డి మైనింగ్ అధికారులు విజయ రామ రాజు సర్వేర్ వెంకటేశ్వర్లు లావణ్య పొల్యూ షన్ బోర్డు అధికారులు శంకరన్ తహసీల్దార్ సంగమిత్ర డిప్యూటీ తహసీల్దార్ సూరయ్య అర్ ఐ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రుణమాఫీ లో భాగంగా బాన్సాడ అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తో కలిసి పాల్గొన్న పట్లోళ్లదేవేందర్ రెడ్డి (రైతు బంధు మండల డైరెక్టర్) మలిదశ ఉద్యమ ఫోరంమండల ప్రధాన కార్యదర్శి బాన్సువాడ.

సీఎంకు పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం అంతంపల్లిలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షులు చిట్టెడు సుధాకర్ రెడ్డి ,నాగరాజు ,జీడి భూపాల్ ,వలకొండసంజీవరెడ్డి గంగారెడ్డి ,సిద్దయ్య ,అమృత, రెడ్డి పిట్ల రాములు, పిట్ల నారాయణ ,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు..

కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా ...

పిడిఎస్యు ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలపై డి ఈ ఓ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు కుళ్ళిన కూరగాయలతో భోజనం వండి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థుల ఫిర్యాదుతో మెస్ లో కూరగాయలను వెళ్లి పరిశీలించారు. అనంతరం దీనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు సరైనటువంటి భోజనం వండి పెట్టడం లేదని, కుళ్ళిన కూరగాయలు మెస్ లో ఉన్నాయని, నీళ్ల ఫ్రిజ్ లో మొత్తం కింద నాచు పేరుకుపోయిందని, చనిపోయిన పురుగులు ఉన్నాయని వారి పరిశీలనలో ని దృశ్యాలను వ్యక్తపరిచారు. నాసిరకం భోజనం పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం ఎంతవరకు న్యాయమని నిలదీశారు. అంతేకాకుండా టాయిలెట్స్ శుభ్రంగా లేని పరిస్థితులు నెలకొన్న శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 20-07-2024

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా గుత్ప, అలిసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కార్మికులు వినతిపత్రం అందజేశారు.కార్మికులు చేపట్టిన 5వ రోజు సమ్మెలో భాగంగా బోధన్ ఎమ్మెల్యేని నిజామాబాద్ లో గల ఆయన నివాసంలో కలిసి 5నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని,తమ సమస్యలు,వెంటనే పరిష్కారం చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.... జిల్లాలో అలీసాగర్ ఆయకట్టు,గుత్ప ఆయకట్టులో రైతులకు వున్న 80వేల ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందిస్తు,నిరంతరం విషసర్పల మధ్య ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విదులు నిర్వర్తిస్తున్నామని వారు అన్నారు.చాలిచాలని వేతనాలు తీసుకుంటు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నమని వారు తెలిపారు. 5నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, ఈఎస్ఐ,పి ఎఫ్,గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు,గణేష్, సభ్యులు నరేష్, మహిపాల్, గణేష్, సునీల్, రూపేష్, కార్తీక్, బుచ్చన్న, రవి, సీతారాం, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పై రైతుల హర్షం.. సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరభిషేకాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీలో భాగంగా రూ. లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై ఎడపల్లి మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎడపల్లి మండలం జన్కంపేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...గత భారాస ప్రభుత్వం10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా రూ.లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చేపూరి కిషోర్, తాహిర్, కిషన్ గౌడ్, సుదర్శన్, సత్యనారా యణ, రాజగౌడ్, మోహన్, లక్ష్మణ్, జింక లింగం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు కృషి చేస్తాం

వీధి కుక్కల సమస్యపై కంట్రోల్ రూమ్ 08462 220234 నంబర్ కు సమాచారం అందించాలి

నగర మేయర్ దండు నీతు కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో వీధి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ కార్పొరేషన్ తరఫున పూర్తిస్థాయిలో కృషి చేస్తామని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. నగరంలోని డిఆర్సి సెంటర్లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అఖిత్, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, వెటర్నరీ డాక్టర్ తో కలిసి మేయర్ సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు గురి చేస్తున్న వీధి కుక్కల స్వైర విహారాన్ని నగర ప్రజల పైన పడకుండా ఉండడానికి నగరంలో గత ఐదు సంవత్సరాలుగా వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వీధి కుక్కలను సంతాన ఉత్పత్తి కలగకుండా ఆపరేషన్ చేసి కుక్కల నియంత్రణకు కృషి చేస్తున్నామని నగర మేయర్ తెలిపారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను చీకటి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్లకుండా చూడాలని, ఎవరైనా ప్రమాదవశాత్తు కుక్కకాటుకు గురైతే స్థానిక జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రిని సందర్శించి తగిన చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వీధిలో సంచరించే కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకొచ్చి ఆపరేషన్లు చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. వీధి కుక్కల బెడద సమస్య ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 220234 కు సమాచారం అందించినట్లయితే వెంటనే ప్రత్యేక బృందం వారు వచ్చి కుక్కలను తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సాజిద్ అలీ, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్‌లో నీళ్లు... వాగ్వాదానికి దిగిన వాహన చోదకులు

- బంకులో పెట్రోలుకు బదులు నీళ్లు- లబోదిబోమన్న వాహనదారులు...
- పెట్రోల్ కొట్టించిన వాహనదారులకు షాక్ - మధ్యలోనే ఆగిపోయిన వాహనాలు
- వాహన చోదకులు కనీస వసతులు లేవని ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుని వెళ్లిన వారి వాహనాలు మధ్యలోనే ఆగిపోవడంతో పలువురు వాహనదారులు కంగుతిన్నారు. ఏమైందో అని మెకానిక్ దగ్గరకి వెళ్తే అసలు విషయం తెలిసింది. సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీళ్లు వచ్చాయని వాహనదారులు తెలిపారు. పెట్రోల్ కొట్టించుకొని బయటకు వెళ్లాక దారి మధ్యలో బైక్ ఆగిపోయి ందని ఆవేదన వ్యక్తంచేశారు.మరమ్మతుల కోసం వాహనాన్ని మెకానిక్ వద్దకు తీసుకెళ్తే అందులో పెట్రోల్ బదులు నీళ్లు ఉన్నాయని చెప్పారని వివరించారు. ఇదేంటని బంకు యజమా నిని నిలదీయగా ముందుగా తనకేం తెలియదు అంటూ బుకాయించారు.అయితే తర్వాత సుమారు 30 వాహనాలు ఒక్కసారిగా రావడంతో కంగుతిన్నారు. కాగా వాహనాలు ఇలా ఒక్కసారిగా ఆగిపోవడంపై వాహనదారులు లబోదిబో మంటున్నారు. సుమారు 30 వాహనాలు ఆగిపోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరెన్ని వాహనాలు వస్తాయో అన్న ఆందోళన నెలకొంది. గతంలోనూ ఈ బంకుపై సివిల్ సప్లై అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం వలన ఇలాంటి ఘటన చోటుచేసుకుందని వాహనదారులు అన్నారు. ఈ ఘటనపై బంక్ యజమానిపై కేసు నమోదు చేయాలని వాహన యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

మత్తు పదార్థాలు, మహిళ పై జరుగు నేరాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం విజయ్ ఫార్మసి కలశాలలో పోలీస్ శాఖవారు మత్తుపదార్థాలు పై అలాగే మహిళపై జరుగు నేరాలపై శుక్రవారం విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గంజాయి, డ్రగ్స్, లాంటి వాటికి దూరంగా ఉండాలని, వీటి వలన జరిగే అనార్థాల గురించి, విద్యార్థులు వివరంగా తెలియజేశారు.ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడినవారు, ఏఒక పనిలో విజయం సాధించలేరని, వారి జీవితమే చిన్నాభిన్నం అవుతుందని తెలియజేశారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు అన్నారు. మహిళలకు జరిగే, నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో హైదరాబాద్ నార్కోటిక్స్ అండ్ డ్రగ్స్ బ్యూరో ఏసీపీ సోమనాథం, నిజామాబాద్ ఏసీపీ రాజవెంకటరెడ్డి, మాక్లూర్ పిఎస్ ఎస్ఐ సుదీర్ రావు, నిజామాబాద్ సైబర్ క్రైం పోలీస్ అధికారి పూర్ణేశ్వర్, విజయ్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్, విద్యాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసిన సంగోజిపేట్ గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన సంగోజీ పేట్ గ్రామ నాయకులు శుక్రవారం బాన్స్ వాడ లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్న ని మర్యాద పూర్వకంగా కలసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన సంగోజీ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచరం సాయిలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలరాజ్ అన్న మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షటించారు .ఈ కార్యక్రమం లో ఒడ్డె లక్ష్మణ్, బాలరాజ్, తదితరులు, పాల్గొన్నారు.

బీర్కూర్ ఎంపీడీవో కు బిజెపి నాయకుల లిఖితపూర్వక ఫిర్యాదు అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల ఎంపీడీవో భారతి నీ శుక్రవారం బిజెపి నాయకులు కార్యకర్తలు కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. గతి కొన్ని రోజుల గా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మురికి కాలువలు శుభ్రం గా లేకపోవడం వల్ల అలాగే బహిరంగ ప్రాంతాల్లో, నీళ్లు నిలవ ఉండడం, చెత్త ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంది తా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు డెంగ్యూ, మలేరియా అలాంటి వ్యాది లా బారిన పడుతున్నారు .దోమల నివారణకు చర్యలు కోసం మండల అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్య దృష్ట్యా మండలం లో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో మురికి కాలువల్లో నీళ్లు నిలువకుండా మురికి కాలువలు శుభ్రం చేసి చేత్త తీసివేసి దోమల నివారణకు దోమల మందు పిచికారి చేసి, బ్లీచింగ్ పౌడర్ వేయాలి అని ఎంపీడీవోని కోరాడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల. సాయి కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి లు, బొంతలా శ్రీనివాస్, మల్లెలా యోగేష్ బిజెపి సీనియర్ నాయకులు, లింగపురం రవి, బీర్ గోండ, హన్మా%శీ%డ్లు, బస్వరాజ్, శంకర్ ,కార్యకర్తలు ,పాల్గొన్నారు.

వృద్ధాప్య వితంతు పెన్షన్లను తక్షణమే అమలు చేయాలి

జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

గత ఏడున్నర సంవత్సరముల నుండి పింఛన్లు ఇవ్వకపోవడం సూచనీయం పింఛన్దారుల్లో అప్లికేషన్ చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి నిరాశకు గురవుతున్నారు గత ప్రభుత్వం వృద్ధాప్య విత్తంతో ఒంటరి మహిళ వికలాంగులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేస్తే ప్రజలు గమనించి తగిన గుణపాఠం చెప్పి ఆ ప్రభుత్వాన్ని పంపించడం జరిగిం ది. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి ఇప్పటివరకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు వృద్ధాప్య పెన్షన్లు వీటన్నిటిని తక్షణమే అమలు చేయాలని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు,అనేకమంది నిరుపేదలు ఇల్లు ఇళ్ల స్థలాలు లేక ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు ఎన్నికలు వచ్చినప్పుడల్లా అర్హులైన నిరుపేదలందరికీ మోసపూరితమైన వాగ్దానంతో అధికారంలోకి వస్తున్నాయి, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప తప్ప ప్రజల సమస్యలు మాత్రం మారటం లేదు, అధికారులు పట్టించుకోవడం లేదు అందుకనే మేము జిఎంపిఎస్ గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం తక్షణమే అమలు చేయాలి.మీరు అమలు చేయకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గత ప్రభుత్వానికే పట్టిన గతి పట్టక తప్పదు అని చెప్పేసి మేము చెప్తా ఉన్నాం, జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడం లింగయ్య

శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యందు రుద్రూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పోశెట్టి గత నెలలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. అతని భార్య అయినా కుమ్మరి సావిత్రికి ప్రమాద భీమా చెక్కును శుక్రవారం మొదట విడతలో ఏడు లక్షల 82 వేల 679 రూపాయల చెక్కుతో పాటు ప్రతినెల వారి కుటుంబానికి పింఛన్ రూపంలో 3000 చొప్పున 13 సంవత్సరాల పాటు నాలుగు లక్షల 68000 చెల్లించినట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాము లైఫ్ ఇన్సూరెన్స్ డి.ఎం. శ్రీనివాస్, ఏ. ఎమ్. నవీన్ ,బి.డి.యం. శంకర్, అజయ్, నవీన్, శ్రీకాంత్, శ్రీనివాస్, బాలరాజ్, తో పాటు డి.వో.లు, ఏజెంట్లు, తదితరులు, పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం.

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపీ పీఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నాగారం మండల ఆర్ఎంపి పిఎంపి సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆర్ఎంపి పిఎంపి ల సంఘం జోనల్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల్ని గుర్తించి గ్రామాల్లో ఉన్న పేదవారికి వైద్య సహాయాలు అందేలాగా ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవాలని ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు. ఆర్ఎంపీలు గ్రామాలలో ఉనికిని కోల్పోతున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపీల సంఘం నాగారం మండల అధ్యక్షులు తీగుళ్ళ ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి వెంకన్న వెంకటేశ్వర్లు నాగేష్ లక్ష్మణ్ ఉపేందర్ మహేష్ రమేష్ రవి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే చేపట్టాలి

పచ్చదనం- స్వచ్ఛదనం పరిపూర్ణమైన గ్రామం మీ సొంతం

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి. ఆహార పదార్థాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు తనిఖీ చేయాలి

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

అన్ని జిల్లాల డిఎల్పిఓలు డిపిఓ లతో శుక్రవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి డి. అనసూయ(సీతక్క)ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం అనే నినాదంతో గ్రామాలు పట్టణాలు పారిశుద్ధ్యం వెళ్ళు విరవాలని ఇందుకు గాను సంబంధిత పంచాయతీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డి అనసూయ(సీతక్క) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు, సంబంధిత డిపిఓ లు డి ఎల్ పి ఓ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి డి. అనసూయ(సీతక్క) మాట్లాడుతూ వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ ప్రజారోగ్యరక్షనే ధ్యేయంగా గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని క్షేత్రస్థాయి లో ప్రత్యేక అధికారులు పర్యటించి రోజు వారి కార్యక్రమాలను పర్యవేక్షించాలని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి తద్వారా త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు ఫ్రైడే డ్రై డే తప్పనిసరిగా పాటించాలని దోమలు లార్వాలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు ఆశ పంచాయతీ సెక్రెటరీ ఇంటింటికి వెళ్లి గ్రామాలలో ఎవరైనా జ్వరాలు బారిన పడినట్లయితే వారిని గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు అన్ని జిల్లాల్లో పంచాయతీ కార్యాలయాల్లో ఫాగింగ్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని సరిపడా బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బాల్స్ పెట్టుకోవాలన్నారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుధ్యం ఆహార తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని పంపిణీ వివరణ నమోదుతో పాటు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎంపీఓ, ఏపీఓ, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు సంబంధిత డిఎల్పిఓ లు డిపిఓలు పాల్గొన్నారు

కపిల, లహరి హోటల్లో నో హైజినిక్ కండిషన్ కిచెన్

డిప్యూటీ కమిషనర్ ఆపరేషన్ లో వెల్లడి

కపిలకు రూ.15వేలు, లహరికి రూ.5వేలు జరిమానా

మూడు రోజుల్లో మార్పు రాకుంటే సీజ్ చేస్తాం

హెచ్చరించిన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రసిద్ధి చెందిన రెండు హోటల్లు తమ వంటశాలలలో శుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్రత గా వ్యవహరించడం పట్ల మున్సిపల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ అధికారులు ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ ప్రత్యేకత తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ లో నగరంలోని పలు హోటళ్లపై సానిటేషన్, ప్రాపర్టీ టాక్స్ థాంక్స్ ట్రేడ్ లైసెన్స్ లకు సంబంధించిన తనిఖీలు నిర్వహించారు. దీంతోపాటు హోటల్ లలో పరిశుభ్రత లేనందున కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో ఉన్న లహరి ఇంటర్నేషనల్ హోటల్ కు రూ.5వేలు, హైదరాబాద్ రోడ్డులోని కపిల హోటల్ కు రూ.15వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. హోటల్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు కచ్చితంగా పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రత పాటించకుండా నిర్లక్ష్యంగా నిర్వహించిన హోటల్స్ హెచ్చరించిన మూడు రోజుల్లో మార్పు రాకుంటే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఆర్ ఓ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ నటరాజ్ గౌడ్, అర్ ఐ సతీష్, జవాన్లు ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

నాగారం మండల కేంద్రంలో ని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈవో అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. మరుగుదొడ్లు శిదిలావస్థలో ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు విన్నవించగా కొత్తవి మంజూరు చేయిస్తామన్నారు. పాఠశాలలో మొక్కల్ని పెంపొందించి సంరక్షించాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు రాందాస్ నాయక్, భాస్కర్ రెసీనా ఉపాధ్యాయుల తదితరులు ఉన్నారు.

గంజాయి, గుట్కా అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్స్

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గంజాయి, గుట్కా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి మహబూబాబాద్ జిల్లా లో యువత మాదకద్రవ్యల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టి జిల్లాను జల్లాడా పడుతున్నారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ...మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, పెండింగ్ చలాన్లు, హెల్మెట్ ధారణ, తదితర విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు . తాగి వాహనం నడిపేవారు మానవబాంబులాంటి వారన్నారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు కేవలం ప్రజల ప్రాణరక్షణ కోసమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యంసేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగు తున్నాయని అన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దన్నారు. ప్రతి పోలీస్స్టేషన్ పరిధిలో ప్రతిరోజు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తనిఖీలు చేస్తారన్నారు.

నేడు హయత్ నగర్ లో విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నేడు హయత్ నగర్ ప్రాంతంలోని కింద తెలిపిన ఏరియాలో విద్యుత్ మరమ్మతులు ఇతర కారణాలవల్ల విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ ఏఈ ఆంజనేయులు తెలిపారు. వీరభద్ర నగర్ ఫీడర్ పరిధిలో శుభోదయ కాలనీ, సుబ్రహ్మణ్య కాలనీ,ఫుట్ నగర్, వీరభద్ర నగర్, సూర్య నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు, స్వాతి రెసిడెన్సి ఫీడర్ పరిధిలో ప్రియదర్శిని కాలనీ,సి ఎస్ ఆర్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, శ్రీ గాయత్రి, వీరన్న గుట్ట, ఆకాష్ నగర్, అంజలి రెసిడెన్సి, స్వాతి రెసిడెన్సి, హతిగూడ, అంజనాద్రి, రాంనగర్, పవనగిరి కాలనీ, శివం హిల్స్, రాజరాజేశ్వరి కాలనీ లో ఉదయం 11:30 గంటలకు 12 గంటల వరకు, హయత్ నగర్ పిడిఎఫ్ పరిధిలో టి నగర్, ఆదిత్య నగర్, హెూ వార్డు పాఠశాల, ఎల్లారెడ్డి కాలనీలో మధ్యాహ్నం 12:30 గంటల నుండి ఒంటిగంట వరకు, మదర్ డైరీ ఫీడర్ పరిధిలో సత్య నగర్, శుభోదయం కాలనీ, కొలను శివారెడ్డి కాలనీ లో, మధ్యాహ్నం 1:00 నుండి 2 గంటల వరకు ప్రగతి నగర్, విజయనగర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్న పోలీస్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు డోర్నకల్ ఎస్.ఐ సంతోష్ డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ ప్రధాన రహదారి 365/**A** (కురవి - ఖమ్మం) ను, కురవి ఎస్.ఐ గోపి కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 930/**P** (మహబూబా బాద్ - ఇల్లందు)ను, గూడూరు ఎస్.ఐ నగేష్ గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 365/**A**(గూడూరు - నర్సంపేట) ను సందర్శించి రోడ్డు దెబ్బతిని ఏర్పడిన గుంతలను పరిశీలించి అధికారులతో కలసి మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండండి

కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి సమన్యాయం

మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏ విషయంలోనూ అధైర్యపడవద్దని మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని బీమ్గల్ మండలంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర చైర్మన్ లకు ఘనంగా స్వాగత ర్యాలీ నిర్వహించి మండలంలో గల సహస్ర గార్డెన్ లో బాల్కొండలోని అన్ని మండల అధ్యక్షులు, నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లుగా మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమింపబడిన ఈరవత్రి అనిల్, తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డి, వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకే విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని, ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫి చేస్తున్నారని, మాట ఇచ్చిన విధంగా ధరణి వాళ్ళ కాకుండా ప్రజల భూములు ప్రజలకు చెందాలని అధికారుల వద్ద సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారని ఆయన అన్నారు. కెసిఆర్ పది సాంవత్సరాలలో లక్షల రూపాయలు లోన్లు తీసుకువచ్చి అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, రేవంత్ రెడ్డి ఇచ్చిభ మాట ప్రకారంగా జిల్లాలో 44,600 కుటుంబాలకు లక్ష లోపు రుణమాఫి చేశారని, అదేవిధంగా ఆగష్టు 15 వరకు 2 లక్షల రుణమాఫి చేస్తామని తెలిపారు. కెాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలనో ఎంతో అభివృద్ధి చేసి దేశాన్ని అభివృద్ధి చేస్తే బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేస్తున్నారన్నారు. ప్రతి దానిపై జీఎస్టీ వేసి మనకు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సోనియా గాంధీ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రధానిగా వుంది సొంత ఇల్లులేదని కానీ మోడీ పది సంవత్సరాలలో ఎంతో సంపాదించాడని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన సూచించారు. 10 సంవత్సరాలు అధికారం లేకున్నా పడిన కష్టాలు తెలుసు... ఈరవత్రి అనిల్ ఈ సందర్భంగా ఖనీజాభివృద్ధి చైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను మేము చూశామని, పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అందదండగ వుందని, ఎన్ని అవకాశాలు వచ్చినా పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ఎన్ని కష్టాలు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారని అందుకే మీరంటే నాకు అభిమానం అని అయన సభాముఖంగా చెప్పారు. ఎప్పడికి కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టమని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి వల్లనే రాజకీయ జీవితంలో మలుపు తిరిగింది.. మానాల మోహన్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో అద్భుతమైన రోజు అని, ఈ రోజును ఎన్నటికీ మరువలేనిదని, సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా అవకాశం ఇచ్చారని, చేసిన ప్రతి పోరాటంలో అండదండగ వుండి సహకారం అంధుచారని, సుదర్శన్ రెడ్డి నాకు ఎన్నో అవకాశాలు ఇచ్చారని అయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గ నాయకులు నాకు ఎంతో సంహరించారని, నిజామాబాదులో చేసిన ప్రతి పోరాటానికి బాల్కొండ నుంచి అనేక మంది వచ్చి నా విజయంలో పలుపంచుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నర్సారెడ్డి, దేవరెడ్డి, రాములు, ముత్యం రెడ్డి, సుంకేటా రవి, బోదిరే స్వామి, జేజే నర్సయ్య అందరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేసారని వారి సేవలను ప్రశంసించారు. నాకు వచ్చిన ఈ పదవిలో అందరి కృషి వుంది అని, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అందరిని కాపాడాల్సిన బాధ్యత పెద్దల పైన ఉందని సుదర్శన్ రెడ్డితో అన్నారు. గ్రామ గ్రామాన రైతు రుణమాఫి గురించి తెలపాలని మాణాల మోహన్ రెడ్డి అన్నారు. తాహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఈ రోజు చేస్తున్న సన్మానం ప్రతి కార్యకర్తకు చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట తప్పకుండ చెప్పిన విధంగా రైతు రుణమాఫి చేసారని, రాబోయే కాలంలో రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు. ఈ పదవి వెనుక కార్యకర్తల గొప్పతనమే.. అన్వేష్ రెడ్డి విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవి వచ్చింది అంటే ఆది కార్యకర్తల గొప్పతనమే అని, కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతు సమస్యల పట్ల చేసిన పోరాటాలు చూసే కాంగ్రెస్ పార్టీ నాకు పదవి ఇచిందనీ, రైతు రుణమాఫి అనేది దేశ చరిత్రలోనే మరువలేనిది, ఒకేసారి రెండు లక్షులు చేయడం అనేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత సంబురాలు చేయాలనీ అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, గొర్త రాజేందర్, నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, భీమ్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మెండోర ముత్యం రెడ్డి, కమ్మర్పల్లి సుంకేత రవి, వేల్పూరు నర్సారెడ్డి,ఎర్గట్ల దేవరెడ్డి, మోర్తాడ్ రాములు, ముప్కల్ ముత్యం రెడ్డి, రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్, రత్నాకర్, మర ఛంద్ర మోహన్, చంద్రు నాయక్, ఇట్టం జీవన్, కుంట రమేష్, నర్సయ్య, రంగు అనిల్ గౌడ్, అన్ని విభాగాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ మహారాజ్‌కి పాదపూజ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ శంకు చక్ర అపార్ట్మెంట్ (శంభు రెడ్డి అపార్ట్మెంట్) లో డిజిటల్ ఫోటో స్టూడియో శ్రీధర్ గురుస్వామి నూతన ఇంటిలో శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ పాదపూజ జరిగింది. అనంతరం రామాయణం గురించి వివరించారు రాముని జననం జగదానంద దాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ గురుస్వామి దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి దంపతులు, భాస్కర్ గురు స్వామి దంపతులు, ఆలయ ఉపాధ్యక్షులు మామిండ్ల నాగరాజుస్వామిదంపతులు,మోతిపేట లక్ష్మారెడ్డి గురుస్వామి దంపతులు, సాయి ప్రసాద్ గురుస్వామి,ర్యాల విట్టల్ రెడ్డి గురుస్వామి, హర్ష పల్లి సాయి రెడ్డి గురుస్వామి, బిందు వెంకటేశం గురుస్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ స్వామి, దేవేందర్ స్వామి, శేఖర్ గౌడ్ స్వామి, అశోక్ రావు, గురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరాఫరాలో అంతరాయం.

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

నేడు 20 -07- 2024 శనివారం మాక్లూర్, నందిపేట్ సబ్ స్టేషన్ లలో, మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3 -00 గంటల నుండి సాయంత్రం 7 -00 గంటలవరకు,విద్యుత్తు సరాఫరాలో అంతరాయం యుంటుందని, వినియోగ దారులు దీనిని గమనించి, సహకరించాలని, విద్యుత్తు శాఖ, అడిషనల్ డివిజినల్ ఇంజనీర్ ఎం .అశోక్ తెలియజేశారు.